


మెయిన్‌లో...

**సమస్యలపై పోరాడేవారికి పట్టభద్రులు పట్టం కట్టాలి : సిపిఐ**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 27 మే, 2024 | పేజీలు : 4

# ఎన్నికల సామాగ్రితో తరలిన సిబ్బంది

# కేంద్రాల వద్ద పటిష్ట భద్రత



### పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎస్‌పి రాహుల్ హెగ్డే,

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ సామాగ్రిని సిబ్బందికి పంపిణి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎస్‌పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, బిఎల్ లత, అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావుతో కలిసి పరిశీలించారు. సామాగ్రి పంపిణీ కేంద్రాల్లో 16 సెక్టార్ అధికారుల ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేసిన 71 ద్వారా పోలింగ్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి అందజేశారు. పోలింగ్ జరగనున్న 71 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. 19 సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించి పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ కోసం 16 రూట్లలో 340 మంది సిబ్బందిని ఎంపిక చేశారు. వీరితో పాటు 500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. జిల్లాలో మొత్తం 51497 మంది ఓటర్లు ఉండగా సూర్యాపేట డివిజన్‌లో 31 కేంద్రాల్లో మహిళలు 17081, పురుషులు 9071 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అలాగే కోదాడ డివిజన్‌లో 22 కేంద్రాల్లో మహిళ ఓటర్లు 8120, పురుష ఓటర్లు 4065 మంది, హుజూర్‌నగర్ డివిజన్‌లోని 18 కేంద్రాల్లో మహిళ ఓటర్లు 8975, పురుష ఓటర్లు 4185 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరి కోసం 29 ప్రాంతాల్లో 71 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణకు 16 మంది తహసీల్దార్లు సెక్టార్ అధికారులు నియమించారు. మూడు డివిజన్‌ల పరిధిలో 22 పోలింగ్ కేంద్రాల్లో 800 మంది ఓటర్లు ఉన్న చోట జంబో పోలింగ్ బాక్సులు, మిగిలిన ప్రాంతాల్లో సాదారణ బాక్సులు వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



మెయిన్‌లో

**పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి**



మెయిన్‌లో

**నల్లబెల్లం పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు**

# గాలి, దుమారం బీభత్సం

## నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, విరిగి పడిన చెట్లు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** అకస్మాత్తుగా వచ్చిన గాలి దుమారం భీభత్సానికి చెట్లు విరిగి రోడ్లపై పడి విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో ఆదివారం ఒక్కసారిగా బలమైన వేగంతో వీచిన ఈదురుగాలుల ధాటికి గ్రామంలోని పలు ఇళ్ళ పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. గాలి వాన దాటికి చెట్లు విరిగి రోడ్లపై అడ్డుగా పడ్డాయి. కాసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడిపోవటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.దేవాలయం సిమెంట్ ఆర్చి సైతం గాలి ధాటికి విరిగి పడింది. బాధిత కుటుంబ సభ్యులు ఏమవుతుందోనని తెలుసుకునే లోపే గాలివాన బీభత్సం సృష్టించింది. ఎలాంటి ప్రాణహాని జరగలేదు. స్వల్ప ఆస్తి నష్టం జరిగింది.





# ఈదురు గాలుల వర్షం

పలుచోట్ల ఇల్లు, చెట్లు కూలి పలువురికి గాయాలు

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** జిల్లాలో ఉదయం నుండి పెరిగిన ఉష్ణోగ్రతతో ప్రజలు అల్లాడి పోయారు. సాయంత్రం భారీ ఈదురు గాలులతో ఒక్కేసారి వాతావరణంలో మార్పులు రావడం జరిగింది. భారీ వేగంతో వీచిన ఈదురు గాలులతో వలన ఇంటి పైకప్పు రేకులు లేచిపోవడం వాహనదారులకు గాయాలవడం జరిగింది. మండల పరిధిలోని ఖాజీరామారం,చందనపల్లి,పట్టణంలో పెద్ద బండ, గొల్లగూడ,హ్యాపీ హోమ్, తోపాటు పలు ప్రాంతాలలో ఇండ్లపైన ఉన్న రేకులు లేచ్చిపోవడం తో ఇంట్లో ఉన్న వస్తువులు,బియ్యం పూర్తిగా వర్షం నీటిలో తడిసి పోయాయి. ఇండ్ల పైకప్పులు పూర్తిగా లేచిపోయి ధ్వంసం అయ్యాయి. అనేక





ఇండ్లు కూలిపోయాయని పట్టణ పరిధిలోగల చెత్త డంపింగ్ యార్డ్ లో చెత్త గాలి కి లేచిపోయి రోడ్లపై రావడం ప్రజలు వాహన దారుల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. చెట్లు కొమ్మలు వీరి కూలిపోవడం తోపాటు కరెంట్ స్తంబాలు విరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూలిన ఇండ్లకు నష్టపరిహారం అందించాలని బాధితులు ప్రభుత్వాని కోరుతున్నారు.

## పిడుగుపాటుకు గడ్డివాము దగ్ధం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో పిడుగుపాటుకు రైతు పంగ ఏడుకొండలు గడ్డివాములు రెండు దగ్ధం అయ్యాయి. సుమారు 50వేల రూపాయల ఆస్థినష్టం జరిగిందని రైతు ఏడుకొండల్ ఆవేదన చెందాడు.

## పానగల్లు చెరువులో వ్యక్తి గల్లంతు

**ప్రజాపక్షం/నల్లగొండటౌన్ :** నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన కొందరు చాపలు పట్టుటకు పానగల్లు చెరువులోకి వెళ్లి విపరీతమైన గాలిలో కొట్టుకుపోయారు. ఇద్దరు వ్యక్తులు పానగలు కట్టవైపు కొట్టుకొని బతికి బయటపడ్డారు. కోడదల సైదులు గల్లంతు అయ్యాడు. ప్రజలు చెరువు ఒడ్డుకు వచ్చినప్పటికీ విపరీతమైన గాలి చీకటి వలన వెతికే పరిస్థితి లేదు. సైదులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/డిండి :** మండలంలోని జిల్లేపల్లి గ్రామానికి చెందిన సంకపెల్లి కొండల్‌రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని ఆదివారం కొండల్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, సిరాజ్‌ఖాన్, మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ధనలక్ష్మి , వెంకటయ్య, హరికృష్ణ, యాదవెందర్‌రెడ్డి, నరేష్, ధన్‌రాజ్, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## భాస్కర్‌ను సస్పెండ్ చేసిన కాంగ్రెస్

**ప్రజాపక్షం/చండూరు :** చండూరు మున్సిపల్ పట్టణానికి చెందిన వడ్డేపల్లి భాస్కర్‌ను కాంగ్రేస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు కాంగ్రేస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. వడ్డేపల్లి బాస్కర్‌ను పార్టీ పట్టణ అధ్యక్ష బాధ్యతల నుంచి గతంలోనే తొలిగించిన కూడ నేటికి నేనే కాంగ్రేస్ చండూరు పట్టణ అధ్యక్షుడుగా చెలామని అవుతూ ప్రేస్‌నోట్‌ను ఇచ్చుకుంటూ పార్టీ ఆదేశాలను దిక్కరిస్తు పార్టీకి నష్టం చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నందున పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు అనంత చంద్రశేఖర్ తెలిపారు. నేటి నుండి వడ్డేపల్లి భాస్కర్ అనే వ్యక్తికి కాంగ్రేస్ పార్టీతో ఏలాంటి సంబంధం లేదని తెలిపారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

దేవాలయ అభివృద్ధికి ఐదు లక్షలు ప్రకటించిన ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కల్యాణం ఆదివారం దేవాలయ ప్రాంగణంలో కన్నుల పండుగలా జరిగింది. దేవాలయ స్థాపన జరిగి ఆరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బ్రహ్మం గారి కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు నకిరికల్ నియోజకవర్గం శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి ఐదు లక్షలు ఇస్తామని ప్రకటించారు. దేవాలయ చైర్మన్ దంపతులు చొల్లేటి బ్రహ్మ చారి సుభద్ర, గుంటోజూ రమేష్ దంపతులు, గడగొజు కృష్ణామాచారి జయలక్ష్మి దంపతులు పిటలపై కూర్చున్నారు.అర్చకులు బేథోజు సత్యనారాయణ, సిద్ధాంతినాగార్జున సత్యనారాయణ శర్మ, ఆనంతాచార్యులు కల్యాణ తంతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపకులు పెందోట సోము, సలహాదారులు వైస్ చైర్మన్ గుంటొజూ రమేష్,ప్రధాన కార్యదర్శి చోల్లేటి శ్రీనివాస చారి, మాజీ జెడ్పిటిసి దూదిమట సత్తయ్య మద్దోజు సుధీర్ బాబు, దేవాలయ ధర్మకర్తలు , బిక్షమాచారి, గడగొజు సత్యనారాయణ, నాగాచారి మండలోజు యాదాచారి జానాచారి,తరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

## జాతీయ మానవహక్కుల సంఘం అధ్యక్షుడి నియామకం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** జాతీయ మానవ హక్కుల సంఘం కొండమల్లేపల్లి నూతన మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని పెండ్లీపాకుల గ్రామానికి చెందిన బచ్చనబోయిన అనిల్ యాదవ్‌ను శనివారం ఆ సంఘం కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ సంఘంలో నిజాయితీగా పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయ పరమైన సేవలు అందిస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌బి. రాథోడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, జిల్లా కోశాధికారి పెద్దిశెట్టి సత్యంలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిల్వ ఉంచిన రేషన్‌బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల పరిధిలోని ఆంబోతు తండాలో ఆంబోతు సుమన్ తన ఇంట్లో నిల్వ ఉంచిన రేషన్ బియ్యం సుమారు ఆరున్నర క్వింటాళ్ళను పట్టుబడి చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. రేషన్ బియ్యం నిల్వ ఉంచిన, రవాణా చేసి అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



**ప్రజాపక్షం/నందికొండ :** ఈ నెల 30 నుండి జూన్ 1 వరకు హైదరాబాద్ దోమలగూడలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ నెట్ బాల్ టోర్నమెంట్ కు నాగార్జునసాగర్ నుండి మొత్తం 24 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జె కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాలలో జరిగిన క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో మొత్తం నల్లగొండ జిల్లా నుంచి 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, వీరిలో వారి ప్రతిభను బట్టి మొత్తం 24 మంది క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని అందులో 12 మంది బాలికలు మరో 12 మంది బాలురు ఉన్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నందికొండ మున్సిపల్ కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ ,నాగార్జునసాగర్ యుజవన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బాలాజీ నాయక్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఆ తరువాత జాతీయ సీనియర్ క్రీడాకారులు సంయుత్ నాయుడు, ధనుష్ నాయక్ రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.

## అందుబాటులో పచ్చిరొట్టె ఎరువులు

**ప్రజాపక్షం/డిండి :** డిండి మండల రైతులకు వ్యవసాయ శాఖ పచ్చి రెట్టె ఎరువులు జీలుగా, జనుము విత్తనాలను పిఏసిఎస్ డిండి, తౌక్లాపూర్ కేంద్రాలలో అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి సిహెచ్. నాగేశ్వర్‌రావు అదివారం తెలిపారు. సబ్సిడిపై అందించే ఈ విత్తనాలు పొందెందుకు రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు జీరాక్స్ తీసుకొని జీలుగా 30 కేజీల బస్తా రూ. 2790 ఉండగా సబ్సిడిపై రూ. 1674 పోగా రైతులకు 1116కే అందిస్తున్నట్లు, జనుము 40కేజీల బస్తా రూ. 3630 ఉండగా సబ్సిడిపై రూ. 2172 పోగా రూ. 1448కే అందిస్తున్నట్లు తెలిపారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ప్రజాపక్షం/డిండి :** డిండి మండలంలో ఆదివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించి మండలంలోని కామేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని ఎర్రారం, టీ. గౌరారం మధ్య దేవరకొండ డిండి ప్రధాన రహదారిపై నాలుగు స్థంబాలు నేలకూలి విద్యుత్ వైర్లు తెగిపోయి చెట్లు విరిగిన కారణంగా విద్యుత్ నిలిచిపోయింది. కామేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని దాదాపు పది గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలిగి విద్యుత్ వెలుగులు నిలిచిపోయాయి. ఎర్రారం నుండి మొదలైన తీవ్ర సుడి గాలి, వర్షం కారణంగా కే. గౌరారంలోని నర్సింహారావుతో పాటు పలు ఇండ్లపై రేకులు ధ్వంసమైయ్యాయి. వర్షం ముగిసిన అనంతరం ఆయా గ్రామాలకు విద్యుత్ అందించేందుకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినట్లు సంబంధిత అధికారులు తెలపగా విద్యుత్ వస్తుందన్న స్పష్టత కనబడంలేదు.

## నేడు ఎంఎల్‌సి ఉపఎన్నిక




**ప్రజాపక్షం/డిండి;** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సీ ఉప ఎన్నికలు సోమవారం జరగనున్న నేపథ్యంలో డిండి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కాలేజీలో రెండు పోలింగ్ కేంద్రాలు ఉండగా పోలింగ్ కు సంబంధించిన అన్ని వసతులు తహశీల్దార్ తిరుపతయ్య నెతృత్వంలో సమకూర్చారు. దాదాపు మండలంలో రెండు పోలింగ్ కేంద్రాల్లో 1428 మంది పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకొన్నునారు. ఇప్పటికే పట్టభద్రులకు సంబంధించిన ఓటర్ స్లీప్‌లను అందించినట్లు తహశీల్దార్ తిరుపతయ్య తెలిపారు.

# 9న కాటమయ్య పండుగను విజయవంతం చేద్దాం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** జూన్ 9 వ తేదీన పట్టణంలో నిర్వహించనున్న కాటయ్య పండుగలో భాగంగా గౌడ కుటుంబ సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని గౌడకుల పెద్దలు కోరారు.ఆదివారం పట్టణంలోని కంఠమహేశ్వర స్వామి దేవాలయం వద్ద గౌడ కులపెద్దలైన బెల్లకొండ చిన్న వెంకటేశ్వర్లుగౌడ్(చిరంజీవిగౌడ్),సోమగాని రామ్మూర్తిగౌడ్,తండు ఉపేందర్‌గౌడ్,అయిల ప్రభాకర్ గౌడ్‌ల సమక్షంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్ సమావేశం అధ్యక్షతన గౌడకుల పెద్దలందరి సమక్షంలో కాటమయ్య పండుగను జూన్ 9న నిర్ణయించుటకు గౌడకుల పెద్దలు నిర్ణయించడం జరిగింది. మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్,బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ అమర్, పాలకూరి బాబు, బాలబోయిన సత్య నారా యణ, యరగాని గురవయ్య, యరగాని బాబు, పండ్ల హుస్సేన్, తండు సాయిరాం, దొంతగాని రమేష్, కుక్కడపు నరసింహారావు, పుట్ట నరసింహా,దొంతగాని శ్రీను,బెల్లంకొండ వెంకటనారాయణ,యలక వెంకటేశ్వర్లు, వల్లపుదాసు వెంకటేశ్వర్లు,గండు పరశురాములు, వల్లపుదాసు సాయన్న, చనగోని సైదులు, కుక్కడపు రామకృష్ణ, బత్తిని వీరప్రసాద్, కుక్కడపు లింగయ్య, వట్టికూటి నాగేశ్వరరావు,మద్దెల వీరస్వామి, సోమగాని కాశీ,వల్లపుదాసు నారాయణ, కప్పల హుస్సేన్, ఐలవెంకన్న, అనంతుల రమేష్, సోమగాని నర్సింహా, వల్లపుదాసు శ్రీను, వల్లపుదాసు కోటయ్యగౌడ్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం,వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు సర్వం సిద్ధమైంది. నేడు నియోజకవర్గంలో 18 పోలింగ్ కేంద్రాలలో ప్రిపరెన్షియల్ బ్యాలెట్ ఓటు సిస్టం ద్వారా ఓటింగ్ జరగనుంది.నియోజకవర్గంలో మొత్తం పురుష పట్టభద్రులు 8,975 మంది, మహిళా పట్టభద్రులు 4,185 మంది మొత్తం 13,165 మంది పట్టభద్రులు ఓటు వినియోగించు కోనున్నారు.హుజూర్‌నగర్‌లో 7 నేరేడుచర్లలో 3, గరిడేపల్లిలో3,మఠంపల్లిలో 2,చింతలపాలెం,మేళ్లచెర్వు,పాలకవీడు మండల కేంద్రాల్లో ఒక్కొక్క పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## పోలింగ్ కేంద్రం పరిశీలన



**ప్రజాపక్షం/చింతలపాలెం:** ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ పోలింగ్‌లో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని హుజూర్‌నగర్‌ఆర్డీవో శ్రీనివాసులు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని, ఓటర్లకు సరియైన వసతులు కల్పించాలని ప్రొసీడింగ్ అధికారి కనకయ్యను ఆదేశించారు. తహసీల్దార్, ఎస్ఐ ఉన్నారు.

## గురువులకు గొప్ప వరం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** విద్యార్థులు అందించే నిజమైన ఆదరాభిమానాలే గురువులకు గొప్ప వరమని చైతన్య పాఠశాల అధినేత మేరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని స్వర్ణవేదిక ఫంక్షన్ హాల్‌లో చైతన్య పాఠశాలలో ఎస్ఎస్‌సి విద్యను అభ్యసించిన 2002/2003పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను పంచుకునేందుకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఆనాటి విద్యార్థుల క్రమశిక్షణ,అనుభవాలు, విజయాలను ప్రశంసించారు. భవిష్యత్తులో విద్యార్థులందరూ మరిన్ని ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు.అనంతరం ఆనాటి విద్యార్థులు తమ గురువులను బొకెలు, శాలువాలతో సన్మానించారు. తాము పాఠశాలలో చదివిన కాలంలో జ్ఞాపకాలను,అనుభవాలను నెమరవేసుకున్నారు.పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకుని చిన్ననాటి అనుభవాలను ఆటపాటలతో పంచుకున్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ధృడత్వం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** క్రీడలు ఆడటం ద్వారా శారీరక,మానసిక ధృడత్వం ఏర్పడుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని విద్యానగర్ యూత్ ఆధ్వర్యంలో కీ.।శే సంధినేని సురేష్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్‌తో కలసి చినవెంకటరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను వెలికితీసేందుకు టోర్నమెంట్ నిర్వహించడం సంతోషంగా ఉన్నదని ఆయన అన్నారు.క్రీడాకారులను పరి చయం చేసుకుని సరదాగా క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.కార్యక్రమంలో కౌన్సిలర్ నాగయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంజమూరి శ్రీకాంత్,కరీముల్లా, డైరక్టర్లు తాళ్ల సురేష్ రెడ్డి,శంకరాచారి,పాల్వాయి కృష్ణమూర్తి,కట్టా గణేష్ రెడ్డి,చింతమల్ల సైదులు,పాండునాయక్,గుగులోతు సైదానాయక్,పొన్నం సుఖేందర్‌గౌడ్,పొన్నం నగేష్,గజ్జల కోటేశ్వరరావు,టోర్నమెంట్ నిర్వాహ కులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నతస్థితి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, శ్రీ కృష్ణ యాదవ సేవా ట్రస్టు చైర్మన్ డాక్టర్ రాంమూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐఎంఎ ఫంక్షన్ హాల్‌లో పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన 100 మంది విద్యార్థులకు నగదు పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి చదివే పేద యాదవ విద్యార్థులకు ట్రస్టు అండగా ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేస్తామన్నారు. యాదవులు ఆర్థికంగా, రాజకీయ, సామాజిక రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ప్రభుత్వం అందజేసే సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో యాదవ విద్యార్థుల కోసం భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మాజీ డిసిఎంఎస్‌చైర్మన్‌వట్టెజానయ్య యాదవ్, ట్రస్టు సభ్యులు రేఖ సత్యం యాదవ్, మర్యాద సైదులు యాదవ్, పోలేబోయిన నర్సయ్య యాదవ్, గొడ్డేటి సైదులు యాదవ్, రాము యాదవ్, సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.

## 2 నుండి రాజకీయ శిక్షణ



**ప్రజాపక్షం/ సూర్యాపేట:** జూన్ 2,3 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దేశంలో మహిళలు చైతన్యం కాకుండా భక్తి ముసుగులో సాంప్రదాయాలతో మొగుడు చాటు ఇల్లాలుగా ఉండే విధంగా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మోడి విధానాలను తిప్పికొట్టేందుకు మహిళలు రాజకీయ చైతన్యం కావాలన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రకళ, కోశాధికారి రేణుక, ఉపాధ్యక్షురాలు జయమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతిరెడ్డికి ఘన నివాళి

**ప్రజాపక్షం/ఆత్మకూర్‌ఎస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బిజెపి సోషల్ మీడియా జిల్లా కోఆర్డీనేటర్ కొప్పుల క్రాంతిరెడ్డి దశ దినకర్మలు మండలంలోని నెమ్మికల్‌లోని వందన గార్డెన్‌లో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్ రావు, నల్లగొండ పార్లమెంట్ ఆ పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిలు క్రాంతిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, నాయకులు మాధగోని శ్రీనివాస్ గౌడ్, చల్లా శ్రీలతరెడ్డి, కర్నాటి కిషన్, జుట్టుకొండ సత్యనారాయణ, పందిరి రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## మద్యం స్వాధీనం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** బెల్ట్‌షాపుపై దాడిచేసి సుమారు 25వేల విలువచేసే మద్యాన్ని ఆదివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పట్టణ ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీకి వెళ్లేదారిలో వరలక్ష్మీ కూల్‌డ్రింక్ యజమాని యాతం గోవిందారెడ్డి అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నాడనే సమాచారం మేరకు అతని షాపుపై దాడిచేసి 69 బీర్ సీసాలు,59క్వార్టర్ సీసాలు,24 (90ఎంఎల్) క్వార్టర్స్‌ను పట్టుబడి చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# భూదాన్‌పోచంపల్లిలో పోలింగ్‌కు ఏర్పాట్లు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: నేడు జరగనున్న ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఉప ఎన్నిక ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు పోచంపల్లి మండలంలో జిల్లా పరిషత్ బాలికల బాలుర పాఠశాలల రెండు పోలింగ్ కేంద్రాలలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. భువనగిరి నుండి ఆదివారం పోలింగ్ అధికారులూ సిబ్బంది సాయంత్రానికే పోలింగ్ మెటీరియల్స్ బ్యాలెట్ బాక్స్‌లను వెంట తీసుకొని పోలింగ్ బూత్‌లకు చేరుకున్నారు. 423,424 రెండు బూత్ పోలింగ్ కేంద్రాలలో 20 మంది పోలింగ్ సిబ్బంది 8 మంది పోలీసులు విధులు నిర్వహించనున్నారు. వీరితో పాటు ఎన్నికల ఉన్నతాధికారులూ పోలింగ్ ప్రక్రియను పరిశీలించనున్నారు. 52 మంది అభ్యర్థులు బరిలో ఉండగా బ్యాలెట్ పేపర్ పద్ధతిలో జరుగుతున్న ఈ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా రెండు కేంద్రాలలో స్త్రీ పురుషులు కలిపి1966 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తు ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామనీ రిటర్నింగ్ అధికారులతో పాటు తహసిల్దారు శ్రీకాంత్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారి గుత్తా వెంకట్ రెడ్డి తెలిపారు. ఉ.గం.8ల నుంచి పోలింగ్ ప్రారంభమై సా.గం.4లకు ముగుస్తుంది.ఎన్నికలు జరిగే సమయంలో పోలింగ్ జరిగే కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. అత్యవసర వైద్య శికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు.ఓటర్లు ఓటు వేసే సమయంలో ప్రాధాన్యత సంఖ్యలు వేసేటప్పుడు జాగ్రత్తలు ఆటించాలని సూచించారు.



# విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక



ప్రజాపక్షం/భువనగిరిరూరల్: విశ్వకర్మ ఫౌండేషన్ హైదరాబాద్ అడ్లూరి రవీంద్రా చారి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాయిగిరి గ్రామంలో తంగళ్ళపల్లి రవికుమార్ వ్యవసాయ బావి వద్ద విశ్వకర్మ ఉచిత వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిసిసి డెలికెట్ తంగళ్ళపల్లి రవికుమార్ భువనగిరి మున్సిపల్ 35వ వార్డ్ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి ముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు. ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ సరైన సమయంలో పెళ్లిళ్లు చేసుకోవడం అవసరము అని, వివాహ పరిచయ వేదికను పెట్టామని దీనిని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. 300 కుటుంబాలకు పైగా పాల్గొన్నారు. వారి యొక్క పూర్తి వివరాలను తెలియపరుస్తూ వివరణ ఇచ్చారు. మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘువర్ధన్ చారి, దళిత సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు చిన్నకృష్ణయ్య, అనసూరి శంకరాచార్యులు రిటైర్డ్ ఈసిఐఎల్, పెరికేటి యాదగిరి చారి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఉన్నారు.

## బియ్యం పంపిణీ

ప్రజాపక్షం/ఆలేరు :ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎల్లమ్మ దశదినకర్మకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆదివారం బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దశరథ, బుచపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న గెలుపు ఖాయం

ప్రజాపక్షం/ఆలేరు :నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలుపు కాయం అని ఆలేరు కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు ఎంఎ ఏజాజ్ అన్నారు. శాసనమండలిలో నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుక అని నోటిఫికేషన్ జాబ్ క్యాలెండర్ విషయంలో తీన్మార్ మల్లన్న ముందుంటాడని గత ప్రభుత్వం తెచ్చిన జీవో 46, 317 రద్దు గురించి మాట్లాడుతాడని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తారని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలుస్తారని అన్నారు.

**విద్యార్థులకు నగదు బహుమతి ప్రధానం**

ప్రజాపక్షం/బీబీనగర్ : ఇటీవల నిర్వహించిన పదవ తరగతి ఫలితాల్లో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు దాసన్న పౌండేషన్ ఆధ్వర్యంలోరూ.5000నగదును చైర్మన్ ప్రదీప్ గౌడ్ విద్యార్థులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా పేద విద్యార్థుల కోసం సహాయ సహకారాలు అందిస్తామని నాన్నగారి ఆశయసాధనకోసం కృషి సూచిస్తున మన్నారు.

# బెల్లి లలిత ఆశయాలను కొనసాగిస్తాం





**టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్**

ప్రజాపక్షం /భువనగిరిరూరల్: తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క ఆశయాలను కొనసాగిస్తాం అని టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో అమరవీల స్తూపం వద్ద బెల్లి లలిత చిత్రపటానికి తంగళ్ళపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో బెల్లి లలితక్క 25వ వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పాటనే జీవితంలో మలుచుకొని చివరిశ్వాస వరకు, స్వరాష్ట్రం కోసం తెలంగాణఆస్తిత్వం కోసం, ఉద్యమించిన వీర వనిత అన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి పొట్టకూటికోసం పత్తి మిల్లులో పనిచేసి, అక్కడ కార్మికుల హక్కుల కోసం సిఐటియులో చేరి కార్మిక హక్కులను సాధించినట్లు చెప్పారు. ఫ్లోరైడ్ తో బాధపడుతున్న ప్రజలను తన పాట ద్వారా చైతన్యపరిచి, 1996లో ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఐక్యవేదిక ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో 1997 మార్చి 8న బోనగిరిలో జరిగిన దగబడ్డ తెలంగాణ సభలో లలితక్క కీలక పాత్ర పోషించిందిదని, ఆ తర్వాత సూర్యాపేట జిల్లాలో తెలంగాణ మహాసభలో తన పాట ద్వారా జనాలను చైతన్య పరిచిందని చెప్పారు. తన ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది దుండగులు ఆమెను హతమార్చడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం బెల్లి లలితక్క కుమారుడిని ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి, ట్యాంక్ బండ్ పై బిళ్ళలు తప్ప విగ్రహం ఏర్పాటు చేయాలి అన్నారు, అమరవీరుల కుటుంబాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, బెల్లి లలిత కుటుంబ సభ్యులు, బెల్లీ సూర్యప్రకాష్, గాయకురాలు వెన్నెల,మొహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ (తాహెర్), ప్రధాన కార్యదర్శి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం పిట్టల బాలరాజ్ సేవాదల రాష్ట్ర కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

**తుర్కపల్లి:** మండల కేంద్రంలో తెలంగాణ గాణ కోకిల బెల్లి లలితక్క 25వ వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ జీవితంలో ఉద్యమ పాటలనే ఊపిరిగా మలుచుకొని చివరి శ్వాస వరకు స్వరాష్ట్రం కోసం తెలంగాణ అస్తిత్వం కోసం ఉద్యమించిన వీర ధీరవనిత బెల్లి లలితక్క అని కొనియాడారు. లలితక్క ఆశయాలు కొనసాగిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పడాల శ్రీనివాస్,బాలు యాదవ్, రాజు, ఐలేష్, నరసింహ యాదవ్, కనకరాజు రాజు, ప్రవీణ్ బాలరాజు, జీవన్, వెంకటస్వామి పాల్గొన్నారు.

**మోత్కూరు:** బెల్లీ లలిత పాట తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మి నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం బెల్లి లలిత 25వ వర్ధంతి సందర్భంగా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఘనంగా నిర్వహించారు. డాక్టర్ గుర్రం లక్ష్మి నరసింహ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మి నర్సింహారెడ్డి బెల్లి లలిత చిత్రపటానికినివాళులర్పించారు. నీళ్లు, నిధులు, నియామకాల, కోసం, గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం పరిచేందుకు ఆటపాటలతో ఉద్యమానికి ఊపిరి పోసింది.

## జూన్ 15, 16న శిక్షణ

ప్రజాపక్షం/భువనగిరిరూరల్: జూన్ 15, 16 తేదీలలో రెండు రోజుల పాటు భువనగిరి పట్టణ కేంద్రంలో జరిగే సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తునట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు. ఆదివారం భువనగిరిలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ఆహ్వాన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న సిపిఎం నాయకత్వానికి పార్టీ సభ్యులకు రాజకీయంగా చైతన్యం కలిగించడం కోసం రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర కార్యక్రమాలను రూపొందించి ప్రజా పోరాటాలను నిర్వహించడం కోసం భవిష్యత్ ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడం కోసం ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని వారు అన్నారు.గద్దె నరసింహ, బట్టుపల్లి అనురాధ, మాయ కృష్ణ, సంగు నరేందర్, సంగు రమాదేవి, ఉదయగిరి మధుమోహన్, పోకల దయానంద్, బందెల ఎల్లయ్య, ఓవల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, దాసరి మంజుల, బండి రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ,గడ్డం వెంకటేష్,నాయకులు లావద్య రాజు,బోడ భాగ్య, లలిత, మాయ రాణి,గీస అంజయ్య, నరాల నరసింహ,గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాపక్షం/రాజపేట : రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల 1998/99 బ్యాచ్ ఎస్ఎస్‌సి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రఘునాథపురంలో ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత విద్యార్థి దశలలో ఎన్నో మధురమైన జ్ఞాపకాలను నెరవేసుకుంటూ గుర్తు చేసుకుంటూ ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క యోగక్షేమాలు తెలుసుకొని ఉన్నతమైన స్థాయిలో ఎదిగిన విద్యార్థులను చూసుకొని ఎంతో సంతోషించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నత విద్య

ప్రజాపక్షం/మోత్కూర్: ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు ఉన్నత విద్య లభిస్తుందని, మోత్కూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ విద్యార్థుల తల్లిదండ్రులకు పత్రికాముఖంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన గ్రామంలో ఉన్న పాఠశాల అమ్మ ఒడిలాంటిదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపధ్యాయులు ఒత్తిడి లేకుండా విద్యార్థులకు విద్య బోదిస్తారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫై టీచర్ల చే విద్యాబోధన జరుగుతుందని, విద్యార్థులకు నోట్ బుక్స్, టెక్స్ బుక్స్ వాటితో పాటు రెండు స్కూల్ యూనిఫామ్ లు కూడా ఉచితంగా అందిస్తున్నారని అన్నారు.

## పద్మశాలి చేనేతసంఘం నూతన కమిటీ

ప్రజాపక్షం/తుర్కపల్లి:మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో పద్మశాలి చేనేత కుటుంబాల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేసుకున్న కమిటీకి మార్కండేయ చేనేత సంక్షేమ సంఘంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా చేనేత సంఘం అధ్యక్షుడిగా నల్ల శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా గుజ్జ రాజ మల్లయ్య, ఎర్రగుంట లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా పెండం బాల్ నర్సయ్య, సహాయ కార్యదర్శిలు ఎర్రగుంట గణేష్, చిలుక నాగార్జున, కోశాధికారిగా గుజ్జ లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా గుజ్జ రాజయ్య, ఎర్రగుంట తిరుమలేష్, చింతకింది సంతోష్ కుమార్, ఎర్రగుంట బాలకృష్ణ, గుజ్జ నరేష్ లను ఎన్నుకున్నారు. పద్మశాలి మార్కండేయ సంఘం ఆధ్వర్యంలో చేనేత కుటుంబాల అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు.

## ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/ఆలేరు : ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామం సిఎస్ఐ పాఠశాలలో 199192 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఆనాటి విద్యార్థులుసన్మానించి షీల్డ్ బహుకరించారు. ఉపాద్యాయులు సరోజిని దేవి, రామచంద్రయ్య, జనవే రంగయ్య వెంకటేష్, సుష్మ, విద్యార్థులు నాగరాజు, వెంకటరెడ్డి, పిక్క శ్రీనివాస్,నర్సింగరావు, తిరుపతిరెడ్డి, సలోమీ, మేరీ ఉన్నారు.